**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.09.09.2018.**

**<u>బిల్లులు లేకుండా బంగారాన్ని తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న టాస్క్‌ఫోర్స్</u>**

***నిందితుల వద్ద నుండి 1232 గ్రాముల బంగారం, మూడు సెల్‌ఫోన్‌లు, మోటారు బైక్ ,రూ.4030/-ల నగదు స్వాధీనం***

ఎటువంటి బిల్లులు లేకుండా బంగారు ఆభరణాలను వరంగల్‌కు తరలించేందుకు ప్రయత్నించిన ముగ్గురు వ్యక్తులను ది.09.09.2018న విజయవాడ టాస్క్‌ఫోర్స్ ఏసిపి శ్రీ జి.రాజీవ్‌కుమార్ గారి ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు వలపన్ని చాకచక్యంగా ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి 1232 గ్రాముల బంగారు ఆభరణాలు, మూడు సెల్‌ఫోన్‌లు, మోటారు సైకిల్ మరియు రూ.4030/- నగదు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విజయవాడ, బిఆర్‌టి రోడ్డు, డోర్ నెం.12-1-132 గల ఇంటిలో నివాసం ఉంటున్న మహ్మద్ షబ్బీర్ (40) అనే వ్యక్తి తను సుమారు 20 సంవత్సరాల నుండి బంగారపు పని చేస్తూ, 2001 సంవత్సరంలో తన ఇంటి క్రింది పోర్షన్‌లో స్వంతంగా నగల తయారీ కార్ఖానా ఏర్పాటు చేసుకుని వ్యాపారం నిర్వహిస్తుండగా, ఇతని వద్ద సుమారు 10 మంది వర్కర్లు పనిచేస్తున్నారు. గత కొంత కాలంగా మహ్మద్ షబ్బీర్ తన నగల దుఖాణంలో బిల్లులు లేకుండా బంగారు ఆభరణాలను తయారు చేసి విక్రయిస్తున్నట్లు అదే విధంగా ఈ రోజు తన షాపులో బంగారు ఆభరణాలు తయారు చేసి వాటిని తన వద్ద పని చేసే పఠాన్ రిజ్వాన్ ఖాన్ (26) మరియు షేక్ షరుఖ్ (19)లతో వరంగల్ తరలించేందుకు సిద్దపడ్డాడు. ఈ నేపథ్యంలో బంగారం అక్రమ తరలింపు గురించి సమాచార మందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఏసిపి శ్రీ జి.రాజీవ్‌కుమార్ గారి ఆధ్వర్యంలో వలపన్ని చాకచక్యంగా అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి 1232 గ్రాముల బంగారు ఆభరణాలు, మూడు సెల్‌ఫోన్‌లు, మోటారు సైకిల్ మరియు రూ.4030/- నగదు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--